నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

ఆదివారం 26 నవంబర్ 2023 | SUNDAY, NOVEMBER 26, 2023 | JAGTIAL | పేజీలు : 12 PAGES



# జగిత్యాల.. అభివృద్ధి ఖిల్లా

## స్వరాష్ట్రంలో దూసుకెళ్తున్న నియోజకవర్గం

- తొమ్మిదేళ్లలో మారిన రూపురేఖలు
- సీఎం సహకారం.. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చొరవ
- తీరిన దశాబ్దాల వ్యథలు
- విద్య, వైద్య పరంగా కొత్త పుంతలు
- ₹511 కోట్లతో మెడికల్ కాలేజీ పనులు
- ఎస్సారెస్పీ పునర్జీవం, చెక్‌డ్యామ్‌లతో సస్యశ్యామలం
- మూడింతలైన వరి సాగు విస్తీర్ణం
- ఇంటింటికీ చేరిన సంక్షేమం
- ఆనందంలో సబ్బండవర్గాలు

..10లో



సమైక్య రాష్ట్రంలో వెనుకబడిపోయిన జగిత్యాల నియోజకవర్గం, స్వరాష్ట్రంలో అభివృద్ధి ఖిల్లాగా మారింది. సీఎం కేసీఆర్ సహకారం, ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరు సంజయ్ కుమార్ కృషితో దశాబ్దాలనాటి కష్టాలు, కన్నీళ్లను దూరం చేసుకొని ప్రగతి పథాన పయనిస్తున్నది. ఒకవైపు అభివృద్ధి వెలుగులు విరజిమ్ముతుండగా.. మరోవైపు సంక్షేమం ఇంటింటికీ చేరింది. విద్య, వైద్య పరంగా కొత్త పుంతలు తొక్కగా, మెడికల్ కాలేజీ ఏర్పాటుతో వైద్యం మరింత చేరువైంది. ఎస్సారెస్పీ పునర్జీవ పథకం, జీవనదిలా మారిన వరదకాలువ, రోళ్లవాగు ఆధునీకరణ, మిషన్ కాకతీయతో జలాలు పరవళ్లు తొక్కుతుండగా, సాగు రెండు వందల శాతం పెరిగింది. జగిత్యాల–నిర్మల్ జిల్లాలను కలిపే కలల వారధి అయిన బోర్నపెల్లి వంతెన సైతం రెండేండ్ల క్రితమే ప్రారంభోత్సవం చేసుకోగా, ఎక్కడికక్కడ రోడ్ల నిర్మాణంతో రవాణా సౌకర్యం మెరుగుపడింది. ఇలా ఒక్కటేమిటి అన్ని రంగాల్లోనూ ప్రగతి సాధించి తొమ్మిదేండ్లలో జగిత్యాల సరికొత్తగా మారింది.

**- జగిత్యాల, నవంబర్ 25, (నమస్తే తెలంగాణ)**



జగిత్యాల : జిల్లా కేంద్రంలోని గీతా విద్యానిలయంలోని సిద్ధమైన సభా వేదిక

## నేడు జగిత్యాల, వేములవాడకు

# అధినేత కేసీఆర్



సభా స్థలి వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాజ్యసభ ఎంపీ దామోదర్ రావు, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్,, ఎమ్మెల్సీ ఎల్ రమణ తదితరులు

- ప్రజా ఆశీర్వాద సభలకు హాజరుకానున్న ప్రగతి ప్రదాత
- భారీ జన సమీకరణకు సన్నాహాలు
- జగిత్యాలలో ఏర్పాట్లను పరిశీలించిన రాజ్యసభ సభ్యుడు దీవకొండ దామోదర్‌రావు
- మరోసారి జగిత్యాల జైత్రయాత్ర కావాలని పిలుపు
- బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్

..2లో

అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్న ప్రగతిప్రదాత, ముఖ్యమంత్రి కేసీఆర్, నేడు జగిత్యాల, వేములవాడకు రానున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పదకొండు సభల్లో పాల్గొని జోష్ నింపిన ఆయన, బీఆర్ఎస్ అభ్యర్థులు డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్, చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ఆదివారం నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలకు హాజరుకానున్నారు. ఆయాచోట్ల బీఆర్ఎస్ నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు. విజయవంతం కోసం భారీగా జన సమీకరణ చేస్తున్నారు. శనివారం జగిత్యాలలో రాజ్యసభ సభ్యుడు దీవకొండ దామోదర్‌రావు, ఎమ్మెల్సీ ఎల్ రమణ, బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కుమార్, వేములవాడలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ ఏర్పాట్లను పరిశీలించారు. నియోజకవర్గాలను అన్నివిధాలా అభివృద్ధి చేసిన అధినేత కేసీఆర్‌కు కృతజ్ఞత తెలిపేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

**- జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 25**

## జాలిపడితే గోసపడుతరు

..11లో



వెనుగుమట్లలో మాట్లాడుతున్న ధర్మపురి అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్

- కాంగ్రెస్‌కు ఓటేస్తే బతుకులు ఆగమే
- ఆ పార్టీ వచ్చేది లేదు.. సచ్చేది లేదు
- ధర్మపురి అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్

# జిల్లాలో ఐటీ హబ్ ఏర్పాటు చేస్తాం

‘కాంగ్రెస్, బీజేపీలు చెప్పింది ఎన్నడూ చేయవు. వారి పాలన మనకు కొత్తనా..? దేశంలో ఎయిర్ ఇండియా వంటి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థలను మూసేసిన బీజేపీ సర్కారు ఇక్కడ చక్కెర ఫ్యాక్టరీ తెరిపిస్తుందని అమిత్‌షా చేసిన ప్రకటన కనీసం నమ్మేటట్టు ఉందా?, ఆయన పేరు అమిత్‌షా కాదు, అబద్ధాల బాద్‌షాగా మార్చుకోవాలి’ అని నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు. నిజాం చక్కెర ఫ్యాక్టరీలను ముంచిందే బీజేపీ మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు అని, లే ఆఫ్ తెచ్చి కోర్టుల్లో కేసులు వేశారని విమర్శించారు. శనివారం కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కు మద్దతుగా రోడ్ షోలు నిర్వహించి, మాట్లాడారు. జిల్లాలో ఐటీహబ్‌ను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ పాలనలో అరాచకం, గొడవలేనని, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి తప్ప మరొక ఆలోచన లేదన్న ఆమె, అభివృద్ధి వైపు ఉంటారా..? అరాచకం వైపు ఉంటారా..? ఆలోచించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**- మెట్‌పల్లి/కోరుట్ల, నవంబర్25**



- ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తాం
- అమిత్‌షా కాదు.. అబద్ధాల బాద్‌షా
- కటాఫ్ లేకుండా బీడీ కార్మికులందరికీ పెన్షన్లు
- ప్రతి ఇంటికీ బీమా కేసీఆర్ ధీమా
- బీఆర్ఎస్‌ది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కుటుంబం
- అభివృద్ధి వైపు ఉంటారా? అరాచకం వైపు ఉంటారా? ఆలోచించాలి
- నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో ఎన్నికల ప్రచారం • అడుగడుగునా నీరాజనం పట్టిన ప్రజలు

..12లో

కోరుట్ల : నంది చౌరస్తా వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత